సిఎం పండరీపూర్ పర్యటనకు పట్టణంలో భారీ ఏర్పాట్లు

జహీరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:
రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సోమవారం మహారాష్ట్రలోని పండరిపూర్, తుల్జాపూర్ పర్యటనలకు రోడ్డు మార్గంలో వెళుతుండటంతో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు జహీరాబాద్‌లో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఉదయం 10 గంటలకు జహీరాబాద్ మీదుగా మహారాష్ట్రలోని పండరిపూర్ దేవాలయానికి చేరుకుంటున్నారు. ముఖ్యమంత్రి మహారాష్ట్ర పర్యటనను పురస్కరించుకుని ఆదివారం మున్సిపల్ కమీషనర్ జి మల్లారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో పర్యటన ఏర్పాట్లపై చర్చించి పలు సూచనలు సలహాలు చేశారు. డివిజన్ పరిధిలోని ఆయా పోలీసు అధికారులతో కేసిఆర్ పర్యటన ప్రశాంతంగా సాగేలా డిఎస్‌పి వి రఘు ప్రత్యేంగా సమావేశం అయి తగు సూచనలు చేశారు. నియోజకవర్గంలోని కోహీర్ చౌరస్తా నుంచి చిరాగ్‌పల్లి వరకు సిఎం దృష్టిలో పడేందుకు పెద్ద ఎత్తున కటౌట్లు ఏర్పాటు చేయడంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు నిమగ్నమయ్యారు.

డయల్ యువర్ డిఎంకు మంచి స్పందన

-గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని వినతులు

జహీరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త: పట్టణంలోని ఆర్టీసి డిపో మేనేజర్ ఆదివారం నిర్వహించిన డయల్ యువర్ డిఎం కార్యక్రమానికి మంచి స్పందన వచ్చిందని డిపో మేనేజర్ తెలిపారు. మర్పల్లి గ్రామానికి ఉదయం బస్సు సౌకర్యం కల్పించాలని యశోద, సునీత, మహమ్మద్ ఆయూబ్, షహీద్ బేగం కోరినట్లు చెప్పారు. న్యాల్‌కల్ మండలంలోని హుసేన్‌నగర్, రాజోలా గ్రామాలకు బస్సును పున రుద్ధరించాలని ప్రయాణీకులు సురేష్, పీపడ్‌పల్లికి బస్సును నడపాలని హరికృష్ణ కోరినట్లు పేర్కొన్నారు. డిపో పరిదిలోని ఆయా గ్రామాల నుంచి ఉదయం 9 గంటల వరకు జహీరాబాద్ పట్టణానికి చేరుకునేలా, సాయంత్రం 5 గంటలకు ఆయా గ్రామాలకు చేరుకునేలా బస్సు సౌకర్యాలు కల్పించాలని కిరణ్ ప్రసాద్, అమృత్‌లు పేర్కొన్నట్లు తెలిపారు. ఆయా గ్రామాలకు బస్సు సౌకర్యం కోసం వినతి చేసిన వినతులను పరిశీలించి తగు చర్యలు తీసుకోనున్నట్లు మేనేజర్ పేర్కొన్నారు.

మాట్లాడుతున్న మంద కృష్ణ మాదిగ

ఎస్సీ వర్గీకరణ అయ్యేవరకు పోరాటాలు నిర్వహిస్తాం

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :
ఎన్ని అడ్డంకులు వచ్చినా నిర్బందాలు విధించిన ప్రాణాలకు తెగి ంచి ఎస్సీ వర్గీకరణ కోసం భవిష్యత్‌లో పోరాటాలు నిర్వహిస్తామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో అదివారం నిర్వహించిన ఎంఎస్‌పి, ఎంఆర్‌పిఎస్, ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల జిల్లా సదస్సులో అయన పాల్గొని మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ కోసం 29 ఏళ్లుగా రాజీలేని పోరాటాలు చేస్తున్నామన్నారు. 2000 సంవత్సరంలో వర్గీకరణ సాధించుకొని ఎంతోమంది మాదిగలకు ఉద్యోగావకాశాలు సాధించుకున్నామన్నారు. మాల కులస్తులు సుప్రీంకోర్టుకు వెళ్లడంతో వర్గీకరణ రద్దు చేశారని తెలిపారు. వర్గీకరణ కోసం ప్రతిపక్షం, అధికార పక్షం మాట్లాడకపోవడం సరికాదన్నారు. అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లడంతో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. తెలంగాణఏర్పాటులో మాదిగలు కీలకపాత్ర పోషిస్తే రాజకీయంలో మాదిగలకు కనీస గౌరవం లేకుండా పోయిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 14 శాతం ఓటింగ్ ఉన్న మాదిగ కులస్తులకు మంత్రి వర్గంలో చోటు లేకపోవడం బాధకరమన్నారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి, ఎంఎస్ఎఫ్ సంఘాల నాయకులు లింగంపల్లి శ్రీనివాస్, కొలిమి మల్లేశం, సుంచు రమేష్, పెరుక పర్శరాములు, మల్లుగారి యాదగిరి, ప్రసాద్, జేరిపోతుల లక్ష్మణ్ పాల్గొన్నారు.

పోచమ్మ దేవతకు బోనాల ఊరేగింపు

చిన్నశంకరంపేట, జూన్ 25, ప్రభాతవార్త:

చెన్నాయిపల్లిలో పోచమ్మకు బోనాలను ఊరెగిస్తున్న మహిళలు

మండల పరిధి చెన్నాయిపల్లిలో భక్తులు ఆదివారం గ్రామ దేవత పోచమ్మకు ఘనంగా బోనాలను ఊరేగించారు. ఆదివారం ప్రతి ఇంటి నుండి రెండు బోనాలను ఎత్తుకోని మహిళలు ఆలయానికి బయల్దేరారు. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పంచారు. పోతరాజుల విన్యాసాలు, యువకుల కేరింతలు, దప్పుచప్పుళ్లు, బోనాలు, బండ్ల ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్షాలు బాగా కురిపించి, ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లేలా చూడాలని వారు కోరుకున్నట్లు తెలిపారు.

బాలమల్లును పరామర్శించిన మంత్రి

సిద్దిపేట రూరల్, జూన్ 25, ప్రభాతవార్త : టిఎస్ ఐసిసి కార్పొరేషన్ చైర్మన్ గ్యాదరి బాలమల్లు తల్లి కమలమ్మ ఇటీవల మృతి చెందడంతో అదివారం బాధిత కుటుంబాన్ని మంత్రి హరీష్‌రావు అదివారం పరామర్శించారు. అనంతరం రెడ్డి ఫంక్షన్ హాల్‌లో మంత్రులు జగదీశ్ రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డితో కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, గ్యాదరి కిషోర్,రసమయి బాలకిషన్, శాసన మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్, ఎమ్మెల్సీలు సుభాష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పల్లె రాజేశ్వర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.అలాగే పలువురు మంత్రులు బాలమల్లు కుటుంబీకులను పరామర్శించారు. అనంతరం వారు కోమటిచెరువు అందాలను తిలకించారు. అలాగే మంత్రి హరీష్‌రావు హోటల్ వ్యాపారి నర్సింహారెడ్డితల్లి ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబీకులను పరామర్శించారు. అలాగే శివాజీనగర్‌లో రాచకొండ రాజమల్లయ్యగౌడ్ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబీకులను పరామర్శించారు.

రైతుబజారు సందర్శన

రైతు బజారులో రైతులతో ముచ్చటిస్తున్న మంత్రి హరీష్‌రావు

మెదక్ రోడ్డులోని రైతు బజారను రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అదివారం అకస్మికంగా సందర్శించారు. రైతు బజారులోని వసతులను రైతుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. రైతు బజారను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. రైతు బజారులో అపరిశ్రుభత కనిపించడంతో ఎస్టేట్ అధికారి ప్రభాకర్‌పై అగ్రహం వ్యక్తంచేశారు. రైతులతో కొద్దిసేపు ముచ్చటించారు. ఇర్రోడు తొక్కులు, మిట్టపల్లి పప్పులు హైదారాబాద్ మార్కెట్‌కు ఎగుమతి చేయాలని ఇందుకు తగు ఏర్పాటు చేయాలని సీపీ శ్వేత, మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ విజితవేణుగోపాల్‌రెడ్డిలకు సూచించారు. కూరగాయలకు గిట్టుబాటు ధర లభిస్తుందని రైతులను అడిగి తెలుసుకున్నారు. అయన వెంట టిఆర్ఎస్ నాయకులు రాధాకృష్ణశర్మ, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, పాల సాయిరాం తదితరులు ఉన్నారు.

టిజెఎస్ జిల్లా కన్వీనర్‌గా నీరుడి స్వామి

గజ్వేల్ టౌన్, జూన్ 25 (ప్రభాతవార్త): తెలంగాణ జన సమితి పార్టీ సిద్దిపేట జిల్లా కన్వీనర్‌గా గజ్వేల్ పట్టణానికి చెందిన నీరుడి స్వామిని నియ మిస్తూ ఆదివారం హైద్రాబాద్‌లో నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భం గా నీరుడి స్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం తనపై నమ్మకముంచి జిల్లా కన్వీనర్‌గా నియమించి నందుకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ జన సమితి బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు. జిల్లా వ్యాప్తంగా తిరిగి అన్ని సంఘాలను కలుపుకొని పార్టీని బలంగా చేస్తామన్నారు. కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా కో-కన్వీనర్ అనిల్‌రెడ్డి, ప్రవీణ్, కీసర స్వామి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

బెజ్జంకి, జూన్ 25, ప్రభాతవార్త : మండల పరిధిలోని వీరాపూర్ గ్రామానికి చెందిన చిలుముల పవన్ గ్రామంలో గల కెనాల్‌లో ప్రమాదవశాత్తు పడిపోయి మృతి చెందగా అదివారం మానకొండూరు మాజీ ఎమ్మెల్యే అరెపల్లి మోహన్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అయన వెంట నాయకులు చిలుముల దేవదాస్, మోహన్, అంజయ్య, బాలయ్య తదితరులు ఉన్నారు.

గోవిందరాజ్‌పల్లిలో ప్రభుత్వ భూమి కబ్జా

కోట్ల విలువైన ప్రభుత్వ భూమి పరాధీనం
పట్టించుకోని రెవెన్యూ అధికారులు

హత్నూర జూన్ 25, ప్రభాతవార్త:
మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ అసైన్‌మెంట్ భూములను బడా నాయకులు కబ్జాచేస్తూన్నా రెవెన్యూ అధికారులు పట్టించు కోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. హత్నూర మండలం గోవిందరాజ్‌పల్లి గ్రామ పరిధిలోని కోట్ల విలువ చేసి ప్రభుత్వం భూమి పరాధీనమైన అధికారుల్లో స్పందన లేదని స్థానికులు అంటున్నారు. పేదలు గుంట భూమి కోరితే కనికరించని రెవెన్యూ అధికారులు కోట్ల విలువైన ఎకరాల కొద్ది ప్రభూత్వ భూమిని కాజేస్తూన్నా కనిపించడం లేదా అని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ భూముల రక్షణ బాధ్యత తమది కాదన్నట్లుగా రెవెన్యూ అధికారులు వ్యవ హరిస్తూన్నారని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూమిని పద్దతిలో కాజేసి దర్జాగా, పంట సాగు చేసుకుంటూ చుట్టూ ఫెన్సింగ్ వేసి అనుభవిస్తున్న రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని వారు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ భూముల పరా ధీనమవుతున్నాయని, అధికారుల నిర్లక్ష్యానికి విలువైన భూములు బడా భూస్వాముల చేతుల్లోకి చేరిపోతున్నా యని, కోట్ల రుపాయాల విలువైన భూముల పరాధీనం కావడం తోపాటు, ప్రభుత్వ లక్ష్యం పక్కదారి పడుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనికితోడు ఆ భూములకు ప్రభుత్వం అందిస్తున్న రైతుబంధు పథకం సహాయం కూడా పక్కదారి పట్టినట్లువుతుందన్నారు. ఈ వ్యవహారమంతా బహిరంగ రహస్యమైనా పట్టించుకునేవారు కరువయ్యారని అన్నారు. ఇక్కడి తీరు, అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్షంగా మారిందన్నారు..హత్నూర మండలం గోవిందరాజ్‌పల్లి గ్రామంలో మొత్తం 1289 ఎకరాల వ్యవసాయ భూమీ ఉంది. భూమిలేని పేదలకు ఉపాధికి, వారి ఆర్థికాభివృద్ధికి 145 సర్వే నెంబర్‌లోని 19 ఎకరాల 9 గుంటల భూమీని సీలింగ్ కింది స్వాధీనం చేసుకొని, 9మంది పేదలకు 1982 సంవత్సరంలో పంపిణీ చేశా రని గ్రామస్థులు తెలిపారు. ప్రభుత్వం పంపిణీ చేసిన భూమిలో లబ్దిదారులు కొంతకాలంసాగుచేసుకున్నారని తెలిపారు. హత్నూర జోగిపేట ప్రధాన రహదారి పక్కన ఉండటంతో డిమాండ్ ఉన్న భూమిగా మారింది.కొందరు పెద్ద భూస్వాములు లబ్దిదారులతో బేరసారాలు నడిపి కొంత సోమ్ము ముట్టచెప్పి స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ప్రస్తుతం మార్కెట్ ప్రకారం ఎకరం 1 కోటీ 50 లక్షల నుంచి 2 కోట్ల వరకు పలుకుతుందన్నారు. ప్రభుత్వం 1982లో కేటాయించిన లబ్ధిదారుల పేర్లు నేటికి రెవెన్యూ రికార్డులలో కొనసాగుతున్నాయి. పలుమార్లు స్థానికులు, రాతపూర్వకంగా అధికారులకు వినతులు ఇచ్చినా ఫలితం లేకపోయిందన్నారు. రికార్డుల ప్రకారం లబ్ధిదారులకైన సీలింగ్ భూమిని అప్పగించాలని లేదా, అన్యాక్రాంతమైన భూమిని ప్రభుత్వమైనా స్వాధీనంలోకి తీసుకోవాలని పలువురు స్థానికుల కొరుతూన్నారు. అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని ప్రజావసరాలకు ఉపయోగించాలని స్థానికులు కోరుతున్నారు. గతంలో ప్రభుత్వం భూమిని, పంపిణి చేసిన లబ్దిదారులు కొందరు మృతి చెందడంతో, వారి కుటుంబ సభ్యులకు కొందరికి, ప్రస్తుతం ప్రభుత్వ భూమిని తమ ఆధీనంలో ఉంచుకున్న, బడా భూస్వామీ ఇటీవల ఒక రాజకీయ నాయకుని మద్యవర్తిత్వంతో కొంత నగదును ముట్టజెప్పి, కొత్త ఒప్పందపత్రాలపై సంతకాలు చేయించుకున్నట్లు తెలిసింది. గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూములకు సంబందించి పూర్తి విచారణ జరిపితే మరిన్ని వాస్తవాలు వెలుగులోకి వస్తాయని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై సంగారెడ్డి ఆర్డీఓ రవిందర్‌రెడ్డిని వివరణ కోరగా విషయం తమ దృష్టికి రాలేదని, విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు.

కబ్జాకు గురైన ప్రభుత్వ భూమి

ఆత్మీయ ఏకగ్రీవ తీర్మానం ఇవ్వడం మీతోనే మొదలు

మంత్రి హరీష్‌రావు

మంత్రి హరీష్‌రావుకు ఏకగ్రీవ తీర్మానం అందజేస్తున్న మాల ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు

సిద్దిపేట రూరల్, జూన్ 25, ప్రభాతవార్త : ఆత్మీయ ఏకగ్రీవ తీర్మాణం ఇవ్వడం మీతో మొదటి బోణి కావడం మీ అందరి ప్రేమ, అభిమాన, అదరణ చూస్తుంటే చాల సంతోషంగా ఉందని మంత్రి హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని పద్మనాయక ఫంక్షన్‌హాల్‌లో అదివారం మాల ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుటుంబసమేతంగా అత్మీయ తీర్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సిఎం కెసిఆర్ రాజధానిలో 125 అడుగుల విగ్రహాన్నిపెట్టి గౌరవించుకున్నామన్నారు.ఎంఈఎపి కోరికమేరకు 500 గజాల స్థలాన్ని కేటాయిస్తున్నట్లు తెలిపారు. మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే గ్యాదరి కిషోర్ మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావుకు సిద్దిపేట మాల ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్వర్యంలో ఆత్మీయ ఏకగ్రీవ తీర్మానం అందజేశారు. కార్యక్రమంలో మాల ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి స్వామిదాస్, డిప్యూటీ తహశీల్దార్ రాజేశం తదితరులు పాల్గొన్నారు. అనంతరం పత్తి మార్కెట్ యార్డులో నిర్వహించిన రాష్ట్ర మేదరి సంఘ రాష్ట్ర కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎంపి ప్రభాకర్‌రెడ్డితో కలిసి మంత్రి హరీష్‌రావు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా మేదరి సంఘం నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రులను సన్మానించిన గౌడ సంఘం నేతలు

సిద్దిపేట రూరల్, జూన్ 25, ప్రభాతవార్త :
సిద్దిపేటకు విచ్చేసిన రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మంత్రి హరీష్‌రావును అదివారం జిల్లా కేంద్రంలోని విపంచి అడిటోరియంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు పల్లె బాలకిషన్‌గౌడ్, బాలగోని సంతోష్‌గౌడ్, పల్లె భాస్కర్‌గౌడ్, గాదగోని హరిగౌడ్, మహిపాల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కాట శ్రీనివాస్‌గౌడ్

డబుల్ బెడ్ రూం ఇళ్లు 50 శాతం స్థానికులకే కేటాయించాలి

-కాంగ్రెస్ పార్టీ పటాన్‌చెరు నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్

రామచంద్రాపురం, జూన్ 25, ప్రభాతవార్త: మండలంలోని కొల్లూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లలో 50 వాతం ఇండ్లను స్థానిక పేదలకే అందచేయాలని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాట శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం కొల్లూర్‌లోని డబుల్ ఇండ్ల ప్రాంతంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కాట శ్రీనివాస్‌గౌడ్ నిరసన కార్యక్రమం నిర్వహించి స్థానిక విలేఖరులతో మాట్లాడారు. ఇటీవల ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు డబుల్ ఇండ్లను ప్రారంభించిన సందర్భంగా కార్యక్రమంలో పాల్గొనేందుకు స్థానిక కౌన్సిలర్లు మయూరి రాజుగౌడ్, రాంసింగ్ నాయక్‌లకు పాసులు జారీ చేసినా ముఖ్యమంత్రి కేసిఆర్‌ను కలవనీయకుండా ముందస్తు హౌజ్ అరెస్టు చేయడం ప్రజలను అవమానించడం కాదా అని ప్రశ్నించారు. పేద ప్రజల కోసం స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి 50 శాతం ఇండ్ల కోసం ముఖ్యమంత్రి వద్ద గళం విప్పాలని హితువు పలికారు. పటాన్‌చెరులో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కోసం ప్రజలు గత 30 సంవత్సరాలుగా డిమాండ్ చేస్తున్నారని, పటాన్‌చెరుకు ఆసుపత్రి మంజూరు కావడం ప్రజల విజయంగా కాట శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పిసిసి సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, మండల అధ్యక్షులు సుధాకర్‌గౌడ్, ఎంపిపి అధ్యక్షులు రవీందర్‌గౌడ్, ఎంపిటిసి సభ్యులు నరేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, కార్పొరేట్ డివిజన్ అధ్యక్షులు ఈశ్వర్‌సింగ్, శ్రీనివాస్, మున్సిపాలిటీ అధ్యక్షులు ఎల్ రవీందర్, నాయకులు వడ్డె క్రిష్ణ, అశోక్, వీరారెడ్డి, శ్యామ్‌రావు, శ్రీహరి, యాదగిరి, వెంకట్‌గౌడ్, నర్సిగ్‌రావు, శశిధర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు మయూరి రాజుగౌడ్, రాంసింగ్ నాయక్, రెడ్డి సరితారెడ్డి, పావని రవీందర్, మైనార్టీ అధ్యక్షులు హబీబ్ జానీ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గెలుపునకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలి

టిపిసిసి ఉపాధ్యక్షుడు గాలి అనిల్‌కుమార్

నర్సాపూర్, జూన్ 25, ప్రభాతవార్త:.
కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని దీంతో నర్సాపూర్ గడ్డపైన కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయాలని టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలి అనిల్‌కుమార్ పేర్కొన్నారు.ఆదివారం నర్సాపూర్ పట్టణంలోని టిపిసిసి రాష్ట్ర నాయకులు సోమన్నగారి లక్ష్మీరవిందర్‌రెడ్డి స్వంత గృహంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలి అనిల్‌కుమార్ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, టిపిసిసి రాష్ట్ర నాయకులు ఆంజనేయులుగౌడ్, సోయన్నగారి లక్ష్మీరవిందర్‌రెడ్డి లతోపాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమక్షంలో ప్రారంబించారు.అంతకుముందు నర్సాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుల గాలి అనిల్‌కుమార్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సాపూర్‌లో బారీ ర్యాలీ నిర్వహించి పార్టీ కార్యాలయం వరకు వచ్చారు అక్కడ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న గాలి అనిల్‌కుమార్ మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ భలోపేతం కోసం అందరం కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుకోసంప్రతి క్యాకర్త సైనికుల్లా పని చేయాలన్నారు.అంతేగాక కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి నర్సాపూర్ గడ్డపైన కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయాలని ఆయన పిలుపనిచ్చారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు 2 లక్షల రుణమాఫి, 5 వందలకే గ్యాస్‌సిలిండర్,80 రూపాయిలకే పెట్రోల్, విధ్యార్థులకు ఫీజురియంబర్స్‌మెంట్ వంటి పథకాలను అమలు చేస్తామన్నారు. ఈ మెనిపెస్టోను గ్రామాలకు వెళ్ళి ఇంటింటికి తిరిగి తెలియజేయాలన్నారు.టిఆర్ఎస్ పార్టీ సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి అమలు చేయడం లేదన్నారు. దీంతో టిఆర్ఎస్ పని ఖతం అయ్యిందన్నారు.టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, టిపిసిసి రాష్ట్ర నాయకులు ఆంజనేయలుగౌడ్, సోమన్నగారి రవిందర్‌రెడ్డి లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీవల్ల రాజకీయాల్లోకి వచ్చి అనేక ఉన్నత మైన పదవులను అనుభవించి పార్టీకి ద్రోహం చేసి ఇతర పార్టీలకు వెళ్లిన సునీతారెడ్డి కనువిప్పు కలిగేల కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. కాగా ఇటీవల జరిగిన కర్పాటక రాష్ట్రం ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి అధికారం చేపట్టిందని గుర్తు చేశారు. అదేవిదంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నా ధీమాను వారు వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో విబేదాలు లేవని ఎవ్వరికి అసెంబ్లీ ఎన్నికల్లో అధిష్టానం ఎవ్వరికి టిక్కెట్టు ఇచ్చినా వారి గెలుపు కోసం అందరం కలిసికట్టుగా కృషి చేస్తామని వారు వెల్లడించారు.
ఈకార్యక్రమంలో ఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల శ్రీనివాస్‌గుప్త, లక్ష్మీకాంతం,యూత్ నాయకురాలు రచనారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేషం,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, మండల మైనార్టీ అధ్యక్షులు అజ్మత్, ఎంపిటీసిలు అశోక్, మండల ఉపాధ్యక్షులు ఉదయ్‌కుమార్, బ్రాహ్మణపల్లి నర్సింలు,యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామాగౌడ్, మండల ఓబిసి అధ్యక్షులు అశోక్‌గౌడ్, నాయకులు గౌడ సంఘం జిలాల కార్యదర్శి భరత్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శివాసిమ్‌బాయ్, ఎన్ఎస్‌యుఐ నాయకులు మణిదీప్,ఉపాధ్యక్షులు చార్ల సందీప్, ఆంజనేయులు, చిన్నఇన్నచింతకుంట శ్రీనివాస్గౌడన, మాణిక్యంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అనిల్‌కుమార్

మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనం నేని సాంబశివరావు

మతాల మధ్య చిచ్చుపెడుతున్న బిజెపి

-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు

జహీరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త: కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం దేశంలో మతాల మద్య చిచ్చుపెడుతోందని హిందూ ఓట్ల కోసం రాజకీయం చేస్తోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం జహీరాబాద్ పట్టణంలో జరుగుతున్న ఆల్ ఇండియా తంజీం ఏ ఇన్సాఫ్ రాష్ట్రన మూడవ మహాసభలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సాంబశివరావు మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతి ఒక్కరు గౌరవించాల్సిన అవసరం ఉందని, ఒకరి మతాలను మరొకరు గౌరవించాలన్నదే తంజీ ఏ ఇన్సాఫ్ ఉద్దశమన్నారు. భారత దేశంలోని ప్రజలందరూ సమానంగా, సంతోషంగా ఉండాలన్నదే సిపిఐ ఉద్దేశంగా పేర్కొన్నారు. రంగనాథ్‌మిశ్రా, సచార్‌కమిటి నివేదికలను బిజెపి అమలు చేయడం లేదని విచారం వ్యక్తం చేశారు. ముస్లింలకు కల్పించిన రిజర్వేషన్లు రద్దు చేస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ముస్లింలకు బెదిరించడం సిరకాదని ఆరోపించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అమెరికా పర్యటనలో భారతదేశం అన్నిమతాలను, కులాలను గౌరవిస్తోందని గొప్పగా చెప్పుకుంటున్నారని, కాని భారత దేశంలో ముస్లింలకు అణివేత కార్యక్రమం కొనసాగుతోందని ఆందోళన వ్యక్తం చేశారరు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్, డివిజన్ కార్యదర్శి కే నర్సింలు, తంజీం ఏ ఎన్సాఫ్ నిర్వాహకులు పాల్గొన్నారు.

సిపిఎస్ రద్దుకై కేంద్ర మంత్రికి తపస్ వినతి

కేంద్రమంత్రి పురుషోత్తంకు వినతిపత్రం అందజేస్తున్న తపస్ నేతలు

మెదక్ మున్సిపాలిటీ, జూన్ 25 ప్రభాతవార్త: తపస్ మెదక్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్‌ల ఆధ్వర్యంలో మహాజన్

పాడి కౌశిక్‌రెడ్డి ఎమ్మెల్సీ పదవి నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలి

మెహిదీపట్నం, జూన్ 25, ప్రభాతవార్త : ముదిరాజ్ కులస్థులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిపై పభుత్వం వెంటనే చర్యలు తీసుకోవడంతో పాటు ఎమ్మెల్సీ పదవినుండి బర్తరఫ్ చేయాలని ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు బండారి వెంకటేష్ డిమాండ్ చేశారు. హుజూరాబాద్‌కు చెందిన ఓ జర్నలిస్టుపై దాడి చేయడంతో పాటు అతని కులంపేరుతో దూషించడాన్ని వ్యతిరేకిస్తూ ఆదివారం కార్వాన్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గుడిలమ్మాపూర్‌లోని వివేకానంద చౌరస్తా వద్ద ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబోమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న బండారి వెంకటేష్ మాట్లాడుతూ...పాడి కౌశిక్‌రెడ్డి కులం దుహంకారంతో మాట్లాడడం సరికాదన్నారు. రాష్ట్రంలో పాడి కౌశిక్‌రెడ్డి తిరగనివ్వమని హెచ్చరించారు. అనంతరం వివేకానంద చౌరస్తా నుంచి ర్యాలీగా వెళ్లి గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆయన వెంట నాయకులు చంద్రకాంత్, ముఖేస్, అక్కెర శకంర్ ముదిరాజ్, బండారి నర్సింహ్మ, స్నేహపతి, క్రిష్ణ, హనుమంతు, రాజు, గిరిలు ఉన్నారు.

సేవా సుపరిపాలన పేదల సంక్షేమం దిశగా బిజెపి

మాజీ మేయర్ బండకార్తిక చంద్రారెడ్డి

అభివృద్ధిపై రూపొందించిన ఇంటింటికి బిజెపి కరపత్రాలను చూపిస్తున్న మాజీ మేయర్ బండకార్తికచంద్రారెడ్డి, నాయకులు

తార్నాక, జూన్ 25 ప్రభాతవార్త: సేవా, సుపరిపాలన, పేదల సంక్షేమం దిశగా బిజెపి పాలన కొనసాగుతుందని మాజీ మేయర్ బండకార్తిక చంద్రారెడ్డి పేర్కొన్నా రు. శాంతినగర్, లాలాపేట్ లక్ష్మినగర్ తదితర ప్రాంతాల్లో శక్తికేంద్రం ఇంచార్జి టెంపుల్ సాయి ఆధ్వర్యంలో ఇంటింటికి బిజెపి కరపత్రాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర నాయకురాలు బండకార్తిక చంద్రారెడ్డి బిజేపి పాలనలో కొనసాగుతున్న అభివృ ద్ధి పనులపై రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేస్తూ బిజేపీకి మద్దతు తెలుపాలని కోరారు. ఈ సందర్భంగా కార్తికరెడ్డి మాట్లాడుతూ డివిజన్‌లో ఎక్కడకి వెళ్లినా సమస్యలే దర్శనమిస్తున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండచంద్రారెడ్డి, సికింద్రాబాద్ అసెంబ్లీ కన్వీనర్ కందాడి నాగేశ్వర్ రెడ్డి, బండ శివారెడ్డి, జిల్లా కార్యదర్శి వీరన్న, లడ్డు, సంతు, కురపాటి శ్రావణ్, రామువర్మ, విజయలక్ష్మి, శోభ, అనసూయ, పద్మ, జానయ్య, వేణు, లక్ష్మి, అశోక్, రాహుల్, పడాల శ్రీనివాస్, ప్రభు, సూర్య, ఓం, వేణు, రవి, ప్రకాష్ పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో ప్రాతినిధ్యం కరువైంది

యాదవ విద్యావంతుల వేదిక

ప్రసంగిస్తున్న యాదవ విద్యావంతుల వేదిక నాయకులు

చిక్కడపల్లి, జూన్ 25 ప్రభాతవార్త: రానున్న శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో యాదవులకు తగిన ప్రాతినిధ్యం కల్పించని రాజకీయ పార్టీలకు ఓట్లు వేసేప్రసక్తే లేదని యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు చలకాని వెంకట్‌యాదవ్ స్పష్టం చేశారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో యాదవ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. 'సీట్లు-వాటా-ఆర్థిక వాటా-రాజ్యాధికారం అంతిమ బాట' అంశంపై పలు సంఘాల ప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చలకాని వెంకట్ మాట్లాడుతూ నేలపై యాదవ్, యాదవ ఉపకులాల జనాభా 18శాతం ఉందని, కాగా జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో ప్రాతినిధ్యం కరువైందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిని దృష్టిలో ఉంచుకుని రాజకీయ పార్టీలు యాదవ, యాదవ ఉపకులాలకు 22 ఎమ్మెల్యే స్థానాలు, 7 ఎమ్మెల్సీ, 5లోకసభ స్థానాలు, రాజ్యసభ స్థానాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆర్‌టిఐ మాజీ చీఫ్ కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు, ద్రవిడ దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు కృష్ణారావు, కోన గురవయ్య, సినీనటీ కరాటే కల్యాణీ, డాక్టర్ కాలువ మల్లయ్య, చింతల రవీంద్రనాథ్, ఉడుత రవీందర్, మన్మోహన్ యాదవ్, పాచబోయిన శ్రీహరి, సిద్ది రమేశ్, మేకల రాములుయాదవ్, నోముల సైదులు, ఆవుల మంజులత, దాసరి శ్రీనివాస్, డాక్టర్ దూదిమెట్ల శ్రీనివాస్, రమేశ్‌యాదవ్, ఆర్ఎన్.గౌతమ్ పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్‌ఫండ్ పేద వర్గాలకు వరం లాంటిది: ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

బాధితుడినికి సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు పంపిణి చేస్తున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, జూన్ 25 ప్రభాతవార్త : అనారోగ్యంతో మెరుగైన వైద్యం కోసం పేదవర్గాలకు సిఎం రిలీఫ్‌ఫండ్ ఒక వరంలాంటిదని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. ఆదివారం గోల్నాకలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన చికిత్స కోసం సిఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తున్నామని చెప్పారు. ప్రమాదకర వ్యాధులతో మెరుగైన వైద్యం కోసం ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందినవారికి ఆర్థికంగా చేయూత అందిస్తున్నామని చెప్పారు. సిఎం కెసిఆర్ ప్రభుత్వం అన్ని వర్గాలకు అండగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్నవారిలో ఎ.కల్యాణి, ఎ.లక్ష్మీ, జె.శేషగిరి, జి.మేఘమాల, ఆర్.రాధామణిలకు రూ.2.68లక్షల విలువగల చెక్కులు అందజేశారు.

వంట కార్మికులకు పెంచిన వేతనాలు చెల్లించాలి

సైఫాబాద్, జూన్ 25 ప్రభాతవార్త:మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం పెంచిన వేతనాలను తక్షణమే చెల్లించాలని ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్, మధ్యాహ్న భోజనం పథకం వర్కర్స్ యూనియన్ నాయకురాలు పి.ప్రేమ్‌పావని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జులై 10వ తేదీ నుంచి వేలాది మంది కార్మికుల నిరవధికంగా సమ్మె చేస్తారని, 7వ తేదీ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తారని, 13వ తేదీన 'చలో హైదరాబాద్' ఆందోళన కార్యక్రమం చేపడతారని వారు హెచ్చరించారు. ఆదివారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో జరిగిన వంట కార్మికుల సమావేశంలో వారు మాట్లాడుతూ వంటకార్మికులకు ప్రభుత్వం రోజుకు కేవలం 33 రూపాయలు మాత్రమే చెల్లిస్తూ వారి శ్రమశక్తిని దోపిడీ చేస్తున్నదని ఆరోపించారు. దీంతో కార్మికులు అనేక పోరాటాలు చేయడంతో ప్రభుత్వం గత ఫిబ్రవరి మాసంలో వీరికి వేతనాలు నెలకు 3వేల రూపాయలుగా పెంచుతూ జివొ నెంబరు 8ని విడుదల చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ సమావేశంలో నాయకులు జంపాల రవీందర్, కుంటాల రాములు, రామ్మూర్తి, ప్రసాద్, రామకృష్ణ, ముంతాజ్, లక్ష్మణ్, మాధవి, సాయిలు పాల్గొన్నారు.

మద్యాన్ని అక్రమణ రవాణా చేస్తే సహించేది లేదు

కంటోన్మెంట్,జూన్ 25 ప్రభాతవార్త: రైల్‌లో ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు మద్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్న ఓ వ్యక్తిని సికింద్రాబాద్ ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ కె.ఏ.బి.శాస్త్రి ఆదేశాల మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ అనీల్ కుమార్ రెడ్డి, ఎక్సైజ్ అధికారులు పవన్ కుమార్, సికింద్రాబాద్ ఎక్సైజ్, రైల్వే పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం సికింద్రాబాద్ స్టేషన్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా ఎస్.ఈశ్వర్ రెడ్డి అనే వ్యక్తి ఢిల్లీ నుంచి 114 మద్యం బాటిళ్లను తీసుకువస్తుండగా ఎక్సైజ్,రైల్వే పోలీసులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని విచారించగా గత 6 నెలల నుంచి మద్యం బాటిళ్లను ఢిల్లీ నుంచి అక్రమంగా హైదరాబాద్‌కు తీసుకువస్తున్నట్లు ఒప్పొకున్నాడు. దాదాపు రూ.2 లక్షల విలువ చేసే మద్యం బాటిళ్లను సీజ్ చేసినట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రావ్ తెలిపారు. మద్యాన్ని అక్రమంగా రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సికింద్రాబాద్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ నవనిత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారులు శివజ్యోతి, ప్రేమ్‌కుమార్‌రెడ్డి, నిజాముద్దీన్,వనిత, సంగీత పాల్గొన్నారు.

చెన్నైలో జాతీయ సాంకేతిక పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

సరూర్‌నగర్, జూన్ 25 ప్రభాతవార్త: చెన్నైలో సొసైటీ ఆఫ్ ఆటోమోబైల్ ఇంజనీర్స్ (ఎస్ఎఇ) ఆధ్వర్యంలో జరిగిన జాతీయ సాంకేతిక పోటీల్లో హైదరాబాద్ శివార్లలోని నాదర్‌గుల్‌కు చెందిన ఎంవిఎస్ ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచి అవార్డులు సాధించారు. దేశంలోని ఐదు రాష్ట్రాలకు చెందిన సుమారు 80 ఇంజనీరింగ్ కాలేజీలకు సంబంధించిన విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీల్లో ఎంవిఆర్ ఎస్ కాలేజీ విద్యార్థులు తమ ప్రతిభతో నాలుగు అవార్డులు సాధించారు. అయితే జాతీయ స్థాయి పోటీల్లో మంచి ప్రతిభ కనబరచి అవార్డులు సాధించిన విద్యార్థులను మాతృశ్రీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ డాక్టర్ కెపి శ్రీనివాసరావు, సెక్రటరీ కె.కృష్ణకుమార్, కోశాధికారి జె.సుధాకర్, కార్యవర్గ సభ్యులు ఎంవి వాసుదేవరావు, ప్రిన్సిపాల్ కనకదుర్గ, వైస్ ప్రిన్సిపాల్ ఎస్‌జిఎస్ మూర్తి అభినందించారు.

అమ్మవారిని వేడుకుంటే కోర్కెలు నెరవేరుతాయి : శ్రీగణేష్

కంటోన్మెంట్,జూన్ 25 ప్రభాతవార్త: కంటోన్మెంట్ లాల్‌బజార్‌లో ప్రసిద్ధిగాంచిన శ్రీ మహంకాలి అమ్మవారిని వేడుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయని బిఆర్ఎస్ నేత ఎన్.శ్రీగణేష్ తెలిపారు. లాల్‌బజార్ చౌరస్తాలో ప్రసిద్ధిగాంచిన శ్రీ మహంకాలి అమ్మవారి ఆలయంలో ఆదివారం పంచనదుల నీటితో అభిషేకం, 108 కలశాలతో నిర్వహించిన ప్రత్యేక పూజలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ మహేందర్ రెడ్డి, నాయకులు భక్త నిరంజన్, గణేష్, శర్మ, పృథ్వీ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

క్షణికావేశంలో ఆత్మహత్యకు పాల్పడకూడదు

తుకారాంగేట్ ఇన్‌స్పెక్టర్ సి.హెచ్.దయాకర్

రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో ప్రసంగిస్తున్న ఎస్ఐ దయాకర్

కంటోన్మెంట్, జూన్ 25 ప్రభాతవార్త: శాంతి భద్రతల పరిరక్షణకు,నేరాలు అదుపు చేసేందుకు పోలీసులు నిరంతరం కృషి చేస్తారని, అందుకు ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని తుకారాంగేట్ ఇన్‌స్పెక్టర్ సి.హెచ్. దయాకర్ తెలిపారు. ఆదివారం రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో యూత్ వెల్ఫేర్ విజ్ఞప్తి మేరకు తుకారాంగేట్ పోలీసులు బస్తీలో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఏమైనా ఇబ్బందులు ఉంటే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కుటుంబంలో జరిగే చిన్న చిన్న గొడవలతో క్షణికావేశంలో ఆత్మహత్యలకు పాల్పడకూడదన్నారు. బస్తీలో కొందరు వ్యక్తులు అసాంఘీక కార్ యకలాపాలకు పాల్పడుతూ గొడవలు సృష్టిస్తున్నారని, అదే విధంగా బస్తీ ప్రధాన రోడ్డు మార్గంలో తాగుబోతుల బెడదతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అందు వల్ల బస్తీలో పోలీస్ పెట్రోలింగ్ పెంచడంతో పాటు సీసీ కెమరాలను ఏర్పాటు చేయాలని అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు ఇన్‌స్పెక్టర్ అంబటి అంజనేయులుకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బాబు,ప్రధాన కార్యదర్శి ఆశీర్వాదం, ఉపాధ్యక్షులు నర్సింగ్‌రావ్, కె.బాబు, కోశాధికారి ప్రశాంత్, సలహాదారులు ఇప్పల రాములు, పరశరామ్, జోబి బ్రదర్స్, వెంకటయ్య, భాస్కర్, బిజెపి నాయకుడు చిన్నవీరయ్య తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాల పంపిణీ

నోట్ పుస్తకాలు పంపిణి చేస్తున్న ముదిరాజ్ సంఘం నేతలు

సికింద్రాబాద్, జూన్ 25 ప్రభాతవార్త : సికింద్రాబాద్ నియోజకవర్గం పార్సిగుట్ట ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్‌ల విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలను, పెన్నులు, పెన్సిల్ బాక్స్‌లు పంపిణీ చేశారు. సంఘం అధ్యక్షుడు కనకయ్య ముదిరాజ్, ఆధ్యక్షత వహించగా బీజేపీ ప్రధానకార్యాదర్శి మేకల సారంగపాణి, రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యాదర్శి నాగేష్‌ముదిరాజ్, ఫౌండర్, ఆర్గనైజర్ మధు ముదిరాజ్, హనుమంతు ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్, రమేష్ ముదిరాజ్, రాకేష్ ముదిరాజ్, అరుణ్, శ్రీనివాస్, రవికుమార్ పాల్గొన్నారు.

క్రీడోత్సవం నిర్వహించడం శుభ సూచకం

పద్మశ్రీ బ్యాట్మింటన్ క్రీడాకారుడు కిడంబి శ్రీకాంత్

క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేస్తున్న శ్రీకాంత్

అల్వాల్, జూన్ 25 ప్రభాతవార్త: క్రీడోత్సవాలు నిర్వహణ ద్వారా యువ క్రీడాకారుల నైపుణ్యాలు వెలుగులోకి వస్తాయని పద్మశ్రీ బ్యాట్మింటన్ శ్రీడాకారులు కిడంబి శ్రీకాంత్ పేర్కొన్నారు. భారతీయ జనతాపార్టీ జాతీయ కోశాధికారి సాయి నిర్వహించిన టీం సాయి స్పోర్ట్స్ ఉత్సవ్‌లో బాగంగా బొల్లారంలో జరిగిన బ్యాట్మింట్ పోటీలు విజేతలకు ఆయన బహుమతులు ప్రధానం చేశారు. క్రీడలను ప్రోత్సహిస్తున్న టీం సాయి బృందాన్ని ఈ సందర్భంగా శ్రీకాంత్ అభినందించారు. యువతను తాము ఎంచుకున్న క్రీడా రంగంలో ప్రోత్సహించాలని తల్లిదండ్రులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రావణ్ కుమార్, సీనియర్ నేతలు దండుగుల వెంకటేష్, హనుమంతరావు, మదుసూధన్ రెడ్డి, రవి కిరణ్, అజిత్, సాయి, కరుణ తదితరులు పాల్గొన్నారు.

ఉజ్జయిని మహంకాళి ఘటాల ఊరేగింపును ప్రారంభించిన మంత్రి

ఘటానికి అలంకరించే ఆభరణాలను అందజేస్తున్న మంత్రి తలసాని

బేగంపేట్,జూన్25 ప్రభాతవార్త: ఆషాఢమాసం భోనాల ఉత్సవాల సందర్భంగా ఆదివారం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి దేవాలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద డప్పు చప్పుళ్ళు, పోతురాజుల నృత్యాల నడుమ మంత్రి ఘాటాల ఊరేగింపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయల ఈఓ మనోహర్‌రెడ్డి, ఆలయ చైర్మన్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి సమావేశం

సమావేశంలో పాల్గొన్న ప్రముఖులు

హైదరాబాద్, జూన్ 25 ప్రభాతవార్త: అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి సర్వ సభ్య సమావేశం ఆదివారం నాడిక్కడ జరిగిందన్నారు. ఈ సమావేశంలో కార్యవర్గం పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. సమితికి ముఖ్య సలహాదారులు, చైర్మన్‌లు, వైస్-ఛైర్మన్, ఫైనాన్స్ కమిటి ఛైర్మన్‌లను ఎన్నుకోవడం జరిగింది. బోనాలు పండగ తరువాత బుర్జుగల్లిలోని హనుమాన్ దేవాలయం పునర్ :నిర్మాణం చేపట్టడం, 5 మెన్ కమిటి వేసి వారి సూచనలకు అనుగుణంగా నూతన సభ్యత్వం విధివిధానాలను రూపొందించుకోవడం జరుగుతుందని కమిటి సభ్యులు తెలిపారు. ముఖ్య సలహాదారులుగా మాజీ ఎంపి వి.హనుమంతరావు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, మాజీ ఛైర్మన్ కె.దుర్గాప్రసాద్‌రెడ్డి, ఛైర్మన్‌గా పంజాల జ్ఞానేశ్వర్‌గౌడ్, వైస్-ఛైర్మన్‌గా గడ్డం లక్ష్మణ్‌గౌడ్, ఫైనాన్స్ కమిటీ ఛైర్మన్‌గా పంజాల గిరిధర్‌గౌడ్ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పంజాల గిరిధర్‌గౌడ్ అధ్యక్షుడు వై.శంకర్‌గౌడ్, రంగంపల్లి రాజు, బింది మల్లికార్జున్‌గౌడ్, చెంగలి సుధాకర్, దొమకొండ కిషోర్, గడ్డం శ్రీధర్‌గౌడ్, మోర పాండుముదిరాజ్, మలక్‌పేట సత్యనారాయణగౌడ్, ఓంకార్‌గౌడ్ ఘనంగా సత్కరించారు.

వైభవంగా బోనాల ఉత్సవాలు జరుపుతాము

ఏకగ్రీవంగా ఎంపికైన ఉత్సవ కమిటీ సభ్యులు

హైదర్షాకోట్ గ్రామం బోనాల ఉత్సవ నూతన కమిటీ సభ్యులను సన్మానిస్తున్న గ్రామ పెద్దలు కడారి జనార్ధన్‌రెడ్డి

నార్సింగి, జూన్ 25 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్‌లోని హైదర్షాకోట్ గ్రామంలో ఈ సారి బోనాల ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తామని గ్రామ పెద్దలు కడారి జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం దేవాలయంలో పుర ప్రముఖులంతా కలిసి బోనాల ఏర్పాట్లు, నిర్వాహణ, గాలిపోచమ్మ ఆలయ నిర్మాణం తదితర అంశాలపై చర్చించారు. అనంతరం బోనాల ఉత్సవ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ చైర్మన్‌గా చేవెళ్ల యాదిరెడ్డి, వైస్ ఛైర్మన్‌గా ప్రతాప్‌రెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కడారి జనార్ధన్‌రెడ్డి, కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డిలు మాట్లాడుతూ ఆశాడ మాసంలో దశాబ్దాల తరబడి గ్రామ దేవతలకు బోనాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. వర్షాకాలం ప్రారంభంలో ప్రజలకు అంటు వ్యాధులు రాకుండా కాపాడాలని కోరుతూ పసుపు, కుంకుమ, వేపాకులతో అందంగా ముస్తాబు చేసిన బోనాలను అమ్మవారికి సమర్పిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీనాథ్‌రెడ్డి, మల్లేష్ యాదవ్, పుర ప్రముఖులు మల్లారెడ్డి, నర్సిహ్మారెడ్డి, రాజిరెడ్డి, కుమార్ యాదవ్, చంద్రప్రకాశ్‌గౌడ్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

గుట్ట పోచమ్మ బోనాలకు రూ.లక్ష అందజేత

షేక్‌పేట్‌లోని గుట్ట పోచమ్మ ఆలయ బోనాల కోసం లక్ష రూపాయలు అందజేసిన నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ రేఖ యాదగిరి దంపతులు

నార్సింగి, జూన్ 25 ప్రభాతవార్త : షేక్‌పేట లోని రెండేళ్లకోమారు జరుపుకునే గుట్ట పోచమ్మ దేవాలయ బోనాల వేడుకల నిర్వాహణ నిమిత్తం నిర్వాహకులకు నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ రేఖ యాదగిరి దంపతులు రూ.లక్షను అందజేశారు. ఆదివారం ఆలయానికి వెళ్ల మహిమాన్విత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రేఖ మాట్లాడుతూ కొలిచిన వారికి కొంగు బంగారంగా గుట్ట పోచమ్మ అమ్మవారు నిలుస్తుందన్నారు. ఏటేటా అమ్మవారిని కొలిచే భక్తుల సంఖ్య పెరుగుతూనే ఉందన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతోనే నేను రాజకీయంలోకి అడుగు పెట్టానని, కౌన్సిలర్‌గా గెలుపొంది, మున్సిపల్ చైర్ పర్సన్‌గా ఎంపికయ్యానని తెలిపారు. అమ్మవారికి ముడుపులు చెల్లించుకొని, ఆశీర్వాదం తీసుకోవడం జరిగిందని రేఖ యాదగిరి వివరించారు.

నేటి నుంచి బండ్లగూడలో అండర్ వాటర్ టన్నెల్ అక్వేరియం ఎక్స్‌ఫో ప్రారంభం

నార్సింగి, జూన్ 25 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలోని జిఆర్‌కే ఫంక్షన్‌హాల్ పక్కన ఉన్న మైదానంలో నేటి నుంచి "అండర్ వాటర్ టన్నెల్ ఆక్వేరియం ఎక్స్‌ఫో" ప్రారంభమవుతుందని నిర్వాహకులు రాజారెడ్డి తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఎక్స్‌ఫో షోను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, కార్పొరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డిల చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందన్నారు. దుబాయ్, సింగపూర్‌లలో ఉండే ఈ షోను కూకట్‌పల్లిలో ఏర్పాటు చేశామని, ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చిందన్నారు. ప్రజల కోరిక మేరకు బండ్లగూడలో ఏర్పాటు చేశామని తెలిపారు. అండర్ వాటర్ ప్రదర్శనతో పాటు హానయండ్లూమ్ స్టాల్స్‌ను కూడా అందుబాటులో ఉంచుతున్నామన్నారు. రకరకాల చేపలు, తాబేళ్లు, జల చరాలు ఈ టన్నెల్‌లో ప్రదర్శించబడుతాయని, పిల్లలు, పెద్దలు అందరూ ఆస్వాదిస్తారని తెలిపారు.

బోనాలు, బతుకమ్మ విశ్వవ్యాపితం కావటం మనకు గర్వకారణం

మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్

ధర్నాచౌక్, జూన్ 25, ప్రభాతవార్త: మన సంస్కృతికి, ప్రతీకగా నిలిచే బోనాలు, బతుకమ్మ పండుగలు విశ్వవ్యాపితంగా ప్రసిద్ధికెక్కటం మనకెంతో గర్వకారణమని మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ అన్నారు. ఆదివారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని జగదీష్ దేవాలయం వద్ద కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో బోనాల ఊరేగింపును ఆయన పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మన పండుగలను రాష్ట్ర పండుగలుగా ప్రకటించి, ప్రభుత్వమే అన్ని ఏర్పాట్లు చేస్తూ పండుగలను ఘనంగా జరుపుతున్న విషయాన్ని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు బోనాల ఉత్సవాలను రాష్ట్ర పండుగగా నిర్వహించాలని కోరినప్పటికీ గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని తెలిపారు. ఈనెల 22 న గోల్కొండలో బోనాలు ప్రారంభం అయ్యాయని, వచ్చేనెల 9న సికింద్రాబాద్ బోనాలు, 16 వ తేదీన పాతబస్తీలో బోనాలు జరుగుతాయని వివరించారు. బోనాలు ఘనంగా నిర్వహించేందుకు వివిధ దేవాలయాలకు తెలంగాణ ప్రభుత్వం 15 వేల కోట్ల రూపాయలు విడుదల చేసిందని, దేశంలో ఒక్క తెలంగాణలో మత్రమే ప్రైవేట్ దేవాలయాలకు ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం అందుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ నేతలు ఎం.ఎన్.శ్రీనివాసరావు, ఎడ్ల హరిబాబు యాదవ్, కుమ్మరి సంఘం నాయకులు పాల్గొన్నారు.

కుమ్మరిసంఘం బోనాలలో పాల్గొన్న కార్మికనేత వి.శ్రీనివాసరెడ్డి: ప్రతి సంవత్సరం నిర్వహించుకునే ఆషాఢ మాసం కుమ్మరి సంఘం బోనాల ఉత్సవాలలో కార్మికనాయకుడు, మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఆదివారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని జగదీష్ మందిర్‌లో ప్రారంభమైన బోనాల ఉత్సవాలలో కుమ్మరి సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎన్.నగేష్, బోనాల కమిటీ ఛైర్మన్ ఎన్.శ్రీనివాస్, హనుమంతరావు శ్రీనివాసరెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కల్వగోపి, సిరిగిరిశ్యాం, కార్తీక్‌యాదవ్, అంజు, శివ, మధు, వెంకటేష్, అమిత్, వంశీ, రాజేష్, త్రినాథ్ పాల్గొన్నారు.

రెండో విడత దళిత బంధు పథకం అమలుకు లబ్ధిదారులను ఎంపిక చేయాలి

సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న యాదయ్యమాదిగ

సైఫాబాద్, జూన్ 25 ప్రభాతవార్త: దళిత బంధు పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం పట్ల తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం హర్షం వ్యక్త

బోనాలు తీసుకెళ్తున్న కుమ్మర్లు

అంగరంగ వైభవంగా కుమ్మర్ల బోనాల జాతర

సిద్దిపేట రూరల్, జూన్ 23, ప్రభాతవార్త : ప్రతి ఏటా అషాఢ మాసంలో అమ్మవార్లకు(గ్రామ దేవతలకు) కుమ్మర్ల తొలి బోనం కార్యక్రమం అదివారం సిద్దిపేటలో ఉత్సవ కమిటీ చైర్మన్ కట్కూరి రవీందర్, వైస్ చైర్మన్ దరిపల్లి ప్రసన్న అధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. జిల్లా కుమ్మర్ల అధ్వర్యంలో 108 బోనాలతో సిద్దిపేట పట్టణంలోని శరభేశ్వర అలయం నుంచి కామన్, వెంకటేశ్వర అలయం మీదుగా కోమటిచెరువు కట్ట మైసమ్మ అలయం వరకు బోనాలు జాతర ఘనంగా నిర్వహించారు. అనంతరం కోమటిచెరువు కట్ట మైసమ్మకు కుమ్మర్ల తొలి భోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. బోనాల జాతరలో జిల్లాలోని నలుమూలల నుంచి కుమ్మర్లు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ, కుమ్మర్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి గోవిందారం శ్రీనివాస్, జిల్లా కుమ్మర్ల సంఘం అధ్యక్షులు దరిపల్లి శ్రీను, ప్రధాన కార్యదర్శి వర్కొలు తిరుపతి, యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి, పైలెట్ ఇంచార్జి నెల్లుట్ల విజయ్‌లు, కట్కూరి రవీందర్, దరిపల్లి ప్రసన్నకుమార్, మూడపల్లి భూమయ్య, దరిపల్లి శ్రీనివాస్, గోవిందారం శ్రీశైలం, అకునూరి శ్రీనివాస్,నెల్లుట్ల ప్రశాంత్, అనంతారం నగేష్, గోవిందారం సంతోష్, నాంపల్లి బాలకిషన్, నెల్లుట్ల రాజు, దరిపల్లి కుమార్, మర్పదగ కిషన్, శాతరాసి రాజు, సాయిబాబా, రమేష్, రాములు, అంజనేయులు, మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బహిరన్‌దిబ్బలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

బహిరన్‌దిబ్బ గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దళిత సంఘాల నాయకులు

అల్లాదుర్గం, జూన్ 25 ప్రభాతవార్త: మండల పరిధిలోని బహిరన్‌దిబ్బ గ్రామంలో ఆదివారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని దళిత సంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సామాజిక హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నక్క సూర్యకుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి సింగర్ సువర్ణ హాజరై అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నక్క సూర్యకుమార్, సింగర్ సువర్ణలు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు యువత ముందుకు సాగాలన్నారు. బహుజనుల హక్కుల కోసం అంబేద్కర్ చేసిన త్యాగాలను స్మరించుకుంటూ అల్లాదుర్గం ఐబీ చౌరస్తా నుండి బహిరన్‌దిబ్బ గ్రామం వరకు, బహిరన్‌దిబ్బలోని పురవీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భీంరావ్ యూత్ అధ్యక్షులు కోర్మోని ప్రభు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బలరాం, గ్రామ నాయకులు ప్రభు, బేతయ్య, మోహన్, రవీందర్, దళిత సంఘాల నాయకులు, అంబేద్కర్ అభిమానులు, బహుజనులు పాల్గొన్నారు.

ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడిగా సాయికుమార్



నియామకం ప త్రాన్ని అందిస్తున్న దృశ్యం

తొగుట, జూన్ 25, ప్రభాతవార్త : తెలంగాణ ముదిరాజ్ మహాసభల తొగుట మండల అధ్యక్షుడిగా ఉల్లెంగల సాయికుమార్ ముదిరాజ్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ నియమిస్తూ నియామక ం ప త్రాన్ని అదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఉల్లెంగల సాయికుమార్ మాట్లాడుతూ ముదిరాజ్ జాతిని ఐక్యం చేస్తూ ముదిరాజ్‌ల అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి పదవి అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు బండా ప్రకాష్, రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి కనకయ్య ముదిరాజలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర, జిల్లా నాయకులు గుండ్లపల్లి శ్రీనివాస్, దమ్మిగారి కనకయ్య, బొక్క శ్రీనివాస్, కొట్టాల యాదగిరి, స్వామి, ధర్మ, గొట్టం రాధాకృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాతను దర్శించుకున్న ఎఫ్‌డిసి చైర్మన్

వంటేరు ప్రతాప్‌రెడ్డిని సన్మానిస్తున్న ఆలయ నిర్వాహకులు

జగదేవ్‌పూర్, జూన్ 25 (ప్రభాతవార్త): మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో శ్రీ దుర్గామాత నూతన ఆలయం నిర్మించి విగ్రహ ప్రతిష్ట ఆదివారం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గుండా రంగా రెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలు ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో దుర్గామాత ఆశీస్సులతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, అదేవిధంగా ధర్మారం గ్రామ ప్రజలకు దుర్గామాత ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనా రెడ్డి, స్థానిక సర్పంచ్ పిట్టల రాజు, కొండపోచమ్మ ఆలయ డైరెక్టర్ కుమ్మరి కనకయ్య, బిఆర్ఎస్ నాయకులు ఆంజనేయులు, ఐలయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ మండల అధ్యక్షుడిగా అశోక్‌గౌడ్

నర్సాపూర్, జూన్ 25, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ మండల బిసి సెల్ అధ్యక్షులుగా రెడ్డిపల్లి గ్రామానికి చెందిన రెడ్డిపల్లి ఉప సర్పంచ్,నర్సాపూర్ ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు అశోక్‌గౌడ్ ను నియమిస్తున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షులు మలేషం ప్రకటించారు.ఈ సందర్భంగా నూతనంగా కాంగ్రెస్ పార్టీ మండల బిసి సెల్ అధ్యక్షులుగా నియమితులైన అశోక్‌గౌడ్ మాట్లాడుతూ తన పై నమ్మకంతో బిసి సెల్‌అధ్యక్ష పదవిని ఇచ్చినందులకు కాంగ్రెస్ అగ్రనేతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిషలు కష్టపడి పనిచేసి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా పని చేస్తానని అదేవిదంగా బిసి లలో రాజకీయ చైతన్యం తీసుకువచ్చి కాంగ్రెస్ పార్టీ గెలుకోసం కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ మండల బిసి సెల్ అధ్యక్షులు అశోక్‌గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేడు మెగా రక్తదాన శిబిరం

హుస్నాబాద్ టౌన్, జూన్ 25, ప్రభాతవార్త : ఆర్టీసి డిపోలో మంగళవారం మెగా రక్తదానశిబిరం నిర్వహించనున్నట్లు మేనేజర్ వెంకటేశ్వర్లు తెలిపారు. రక్తదాన శిబిరానికి ఆర్టీసిలో పనిచేస్తున్న డ్రైవర్లు, కండక్టర్లతో పాటు వారి బంధువులు,అలాగే ఆర్టీసికి అద్దెబస్‌లు నిర్వహిస్తున్న కార్మికులు సైతం రక్తదాన శిబిరంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దీంతో ఇతరుల ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా ఆదుకునే వారమవుతామని వెంకటేశ్వర్లు కార్మికలోకానికి విజ్ఞప్తి చేశారు.

దళిత జాతి కోసం దళిత జర్నలిస్టులు పనిచేయాలి

సిద్దిపేట రూరల్, జూన్ 25, ప్రభాతవార్త : డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఇచ్చిన రిజర్వేషన్లవల్లే ఈరోజు ఉద్యోగులు, ఎమ్మెల్యేలు, మంత్రులు అవుతున్నామని ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని విపంచి అడిటోరియంలో డిడబ్ల్యుజెఎస్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఇంటర్నేషనల్ దళిత్ జర్నలిస్టు నెట్ వర్క్ తెలంగాణ చాప్టర్ రాష్ట్రస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంబేద్కర్ చెప్పిన సూచనలు కొంతమంది మాత్రమే పాటిస్తున్నారని ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. ప్రజలను చైతన్యం చేయడంలో జర్నలిస్టులపాత్ర చాల గొప్పదన్నారు. పోటీ ప్రపం చంలో దళిత జర్నలిస్టులు నిలదొక్కుకోవడానికి ఐడి జెఎన్ పనిచేస్తుందన్నారు. బిఆర్ఎస్ సర్కారు చేస్తున్న కార్యక్రమాలు దేశంలో ఎక్కడ లేవన్నారు. కళ్యాణలక్ష్మీ పథకం ప్రారంభించింది మొదట దళితుల కోసమేనని తర్వాత అందరికీ ఇవ్వడం జరుగు తుందన్నారు. అదే తరహాలో దళితబందు ఇవ్వడం జరుగుతుందన్నారు. రెండో విడత దళితబంధులో అన్ని నియోజకవర్గాలలో దళిత జర్నలిస్టులకు దళిత బంధు ఇవ్వడం

మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

జరుగుతుందన్నారు. హైదారాబాద్ నడిబొడ్డున 125 అడుగుల అ ంబేద్కర్ విగ్రహం పెడితే దేశం గర్వపడిందని ఆ ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. దళితజాతి కోసం పనిచేసే విధం గా దళిత జర్నలిస్టులు పనిచేయాలన్నారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో గొప్పదన్నారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, డిడబ్ల్యుజెఎస్ జిల్లా అధ్యక్షులు జంగం రాజలింగం, ప్రధాన కార్యదర్శి మంద జనార్దన్, ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, వివిధ జిల్లాల నుంచి వచ్చిన దళిత జర్నలిస్టులు, ఐడిజెఎన్ ఎపి ప్రతినిధులు మాట్లాడారు.కార్యక్రమంలో మంత్రులు సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎంపి ప్రభాకర్‌రెడ్డి, గజ్వేల్ ఎంపిపి, వివిధ జిల్లాలకు చెందిన దళిత జర్నలిస్టులు, డిడబ్ల్యుజెస్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్సీ, ఎఫ్‌డిసి చైర్మన్

దేశానికే దళితబంధు ఆదర్శం

-ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, జూన్ 25 (ప్రభాతవార్త): దళిత బంధు దళితుల జీవితాల్లో వెలుగులు నింపుతుందని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలో సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత బంధు రెండో విడత అందించడానికి ఉత్తర్వులు జారీచేసిన సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల జీవితాల్లో వెలుగులు నింపడానికి, ఆర్థికంగా బలోపేతం చేయడానికి సిఎం కెసిఆర్ దళితబంధు పథకం ప్రవేశపెట్టారన్నారు. ఇప్పటికే తొలివిడత దళితబంధు తీసుకున్న కుటుంబాలు గౌరవప్రథంగా జీవిస్తున్నారని, దళిత బంధు పథకం దేశానికే ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు జెడ్‌పిటిసి పంగ మల్లేశం, ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, మండల పార్టీ అధ్యక్షుడు బెండె మధు, కౌన్సిలర్లు రజితగౌడ్, బొగ్గుల చందు, నవాజ్‌మీరా, విరాసత్ అలీ, శివకుమార్, గుంటుకు రాజు, మోహన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ప్రతీక గులాబీ జెండా

శంకర్‌పల్లి, జూన్ 25 ప్రభాతవార్త: కోట్ల గొంతుకలను ఏకం చేసిన జెండా, నాలుగున్నర కోట్ల తెలం గాణ ప్రజల ఆత్మగౌరవ ప్రతీక గులాబీ జెండా అని చేవెళ్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శంకర్‌పల్లి మండలంలోని మోకిలా గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడిగా గోపాల్‌చారి ఎన్నికైన సందర్భంగా ఆదివారం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కొండకల్ క్రాస్ రోడ్డులో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో ఖచ్చితంగా మూడోసారి బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని అన్నారు. మూడోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి అవుతారని తెలిపారు. 9 ఏండ్ల కెసిఆర్ పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. ఏ రాష్ట్రంలోలేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్నారని అన్నారు. కార్యకర్తలు గ్రామంలో బిఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శంకర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటటీ మాజీ చైర్మన్ రాజు నాయక్, శంకర్‌పల్లి మాజీ ఉపసర్పంచ్ ఎస్.ప్రవీణ్‌కుమార్, మున్సిపల్ కౌన్సిలర్ చంద్రమౌళి, నాయకులు పాల్గొన్నారు.

రాజ్యాంగ నిర్మాణం చేసిన గొప్ప వ్యక్తి అంబేద్కర్

కొందుర్గు, జూన్ 25, (ప్రభాతవార్త) : అంటరాని తనం, పేదరిక నిర్మూలనతో పాటు అనగారిన కులాల అభివృద్ధి కోసం పాటు పడి భారత రాజ్యాంగా నిర్మాణం చేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ బీఆర్ అం బేద్కర్ అని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని విశ్వనాథ్‌పూర్‌లో ఏర్పాటు చేసిన నూతన అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కారించారు. అనంతరం విగ్రహ దాత కంట్రాక్టర్ కె.కృష్ణను సన్మానించి అభినందించారు. యువకులు అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. తర్వాత రేగడి చిల్కమర్రి, ముట్పూర్, చుక్కపేట, రాంచంద్రాపూర్, దేవాలయాలకు దూప దీప నైవేద్యాల కోసం ప్రభుత్వం నుంచి వచ్చిన ప్రోసిడింగ్ కాఫీలను పూజారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, సర్పంచులు శ్రీధర్‌రెడ్డి, లింగంగౌడ్, కుమ్మరి బాల్‌రాజ్, నరేందర్, నాయకులు దామోదర్‌రెడ్డి, వంకాలయ నారాయణరెడ్డి, ప్రేమ్‌కుమార్, రాంరెడ్డి, వజ్రలింగం, అబ్దుల్ కలామ్, దర్గా రాంచందర్, రెడ్డి నర్సింలు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌లో యువకులు చేరిక

దౌల్తాబాద్, జూన్ 25, ప్రభాతవార్త ః దౌల్తాబాద్ మండలలోని వివిధ గ్రామాలకు చెం దిన 350 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఆదివారం కొడంగల్‌లో ఎమ్మె ల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పట్నం నరేం దర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరగా ఎమ్మె ల్యే వారిని కండు వాలతో పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్, జడ్పీటీసీ కోట్ల మహిపాల్, కొడంగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుజాత మోహన్‌రెడ్డి, డైరెక్టర్ భానుప్రకాశ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కులం పేరుతో దూషించిన కౌశిక్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

-ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు రాగుల రాజు

జగదేవ్‌పూర్ ఎస్ఐకి వినతిపత్రం అందజేస్తున్న ముదిరాజ్ సంఘం నేతలు

జగదేవ్‌పూర్, జూన్ 25 (ప్రభాతవార్త): ముదిరాజ్ కులానికి చెందిన ఓ జర్నలిస్టును కులం పేరుతో దూషించిన ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జగదేవ్‌పూర్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రాగుల రాజు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ముదిరాజ్ నేతలతో కలిసి కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మకు పాడె కట్టి ఊరేగింపు నిర్వహించి అంబేద్కర్ చౌరస్తా వద్ద దహనం చేశారు. అనంతరం కౌశిక్‌రెడ్డిపై కేసు నమోదు చేయాలని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ కృష్ణమూర్తికి ఫిర్యాదు పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దురహంకారంతో ముదిరాజ్ వీడియో జర్నలిస్టుపై దాడిచేయడమేకాకుండా అసభ్యకరమైన పదజాలంతో ముదిరాజ్ కులాన్ని కించపరిచేలా మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. వెంటనే కౌశిక్‌రెడ్డిని బిఆర్ఎస్ పార్టీ నుంచి బర్తరఫ్‌చేసి ఎమ్మెల్సీ పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు దండు లావణ్య మల్లేశం, బిక్షపతి, మంజుల రమేష్, కనకలక్ష్మి చంద్రం, మాజీ సర్పంచ్ కొంపల్లి కరుణాకర్, యజన సంఘం అధ్యక్షుడు హేమ సురేష్, మహిళా అధ్యక్షురాలు కొన్నె జయమ్మ, యువజన ప్రధాన కార్యదర్శి తీగుళ్ళ బాలకిషన్, చెక్కల పరమేశ్వర్, దామోదర్, కోశాధికారి కొంపల్లి శ్రీను, ముదిరాజ్ సంఘం వివిధ గ్రామాల అధ్యక్షులు బరిగె నర్సింలు, ఎల్లేష్, చెక్కల నరేష్, సుధాకర్, నర్ర స్వామి, పి.రమేష్, పాల్గొన్నారు.

రాచయ్యస్వామిని సన్మానించిన నరోత్తం

రాచయ్యస్వామిని సన్మానిస్తున్న టిపిసిసి సభ్యులు వై నరోత్తం

జహీరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త: భారత్ గౌరత రత్న సమ్మాన్ అవార్డును, వరల్డ్ ఉమెన్ రైట్స్ ప్రొటెక్షన్ కమీషన్ వారి అవార్డును అందుకున్న రంజోల్ రాజయోగి ఆశ్రమ పీఠాధిపతి రాచయ్యస్వామిని టిపిసిసి సభ్యులు వై నరోత్తం ఆదివారం ఘనంగా సన్మానించారు. పట్టణ శివారులోని రంజోల్ గ్రామంలోని రాజయోగ ఆశ్రమంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ యం జైపాల్‌రెడ్డి, టిపిసిసి నేత వై నరోత్తంలు శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జైపాల్‌రెడ్డి, నరోత్తంలు మాట్లాడుతూ జహీరాబాద్ ప్రాంతానికి చెందిన వ్యక్తికి అవార్డు అందించడం ఆనందంగా ఉందని, రాచయ్యస్వామి జహీరాబాద్ ప్రాంతంలో ప్రజలకు మానవత్వ విలువలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తున్నట్లు గుర్తు చేశారు. కార్యక్రమంలో సొసైటీ బుచ్చిరెడ్డి, సర్పంచ్ పాండురంగారెడ్డి, వీరశైవ జంగమ సమాజం తాలుకా అధ్యక్షులు శ్రీనివాస్‌స్వామి, కో-ఆప్షన్ సభ్యులు మైనోద్దిన్, భీమ్ శంకర్, మ్మద్ యుసూఫ్, నారాయణరెడ్డి, భాస్కర్, వేణుగోపాల్‌రెడ్డి, కార్తీక్‌రెడ్డి, చెంగల్ జైపాల్, ఆఫ్సర్ దిల్‌దార్ తదితరులు పాల్గొన్నారు.

పందిల్ల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా గూళ్ల సారయ్య

హుస్నాబాద్ రూరల్, జూన్ 25, ప్రభాతవార్త : హుస్నాబాద్ మండలం పందిల్ల గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా గూళ్ళ సారయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఆదివారం సంఘం సభ్యులు సమావేశమై ఎన్నికలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్నికైన సారయ్య మాట్లాడుతూ సంఘంలో ఉన్న సమస్యల పరిష్కారంతో పాటు హకుకల సాధనకు తనవంతు కృషి చేస్తానని ప్రకటించారు.

ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న ముదిరాజ్ నాయకులు

కౌశిక్‌రెడ్డిని ఎమ్మెల్సీ పదవి నుంచి బర్తరఫ్ చేయాలి

కొల్చారం, జూన్ 25 ప్రభాతవార్త: ముదిరాజ్‌ల ఆందోళనలతో కొల్చారం బస్టాండ్ ప్రాంతం అట్టుడికింది. జర్నలిస్టు బండి అజయ్ ముదిరాజ్‌పై ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి నిర్బంధ దాడిని నిరసిస్తూ ముదిరాజ్ సంఘం కొల్చారం శాఖ ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన క్యాక్రమం చేపట్టారు. ఆదివారం మండల కేంద్రమైన కొల్చారంలోని మెదక్-హైదరాబాద్ ప్రధాన రహదారిపై బస్టాండ్ ఆవరణలో ముదిరాజ్ సంఘం నేతలు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నర్సింలు, ఉపాధ్యక్షులు కన్నెబోయిన రమేష్, నాయకులు తిమక్కపల్లి గోపాల్‌లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిని ఎమ్మెల్సీ పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టు బండి అజయ్‌కు బేషరతుగా ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలన్నారు. విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టు అజయ్‌పై దాడి అప్రజాస్వామికమని అన్నారు. ప్రతికా స్వేచ్ఛపై దాడిని తీవ్రంగా ఖండిసునతన్నామని ముదిరాజ్ సంఘం సభ్యులు అన్నారు. ముదిరాజ్ జాతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని, ముదిరాజ్ జాతికి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని, లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. అనంతరం కొల్చారం పోలీస్ స్టేషన్‌లో ముదిరాజ్‌లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు మాజీ సొసైటీ చైర్మన్ గుడాల నర్సింలు, రమేష్, గ్యాస్ కృష్ణ, గోపాల్, గడ్డమీది నర్సింలు, యాదగిరి, ధన్‌రాజ్, పుల్లబోయిన నర్సింలు, యాదగిరి, దశరథ్, శ్రీను, కోనాపూర్ రాజు, ఆశన్నగారి అంజం, పోచయ్య, చంటయ్య, నాగయ్య, మల్లేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విఠలేశ్వర కళ్యాణోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం

ఎమ్మెల్యే భూపాలరెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న దృశ్యం

పెద్దశంకరంపేట, జూన్ 25 ప్రభాతవార్త: శ్రీ రుక్మిణి విఠలేశ్వర కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాలరెడ్డికి ఆదివారం ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ నెల 29న తొలి ఏకాదశి సందర్భంగా స్వామి వారికి అభిషేకాలు, పల్లకి సేవ, 30న శుక్రవారం మూలమంత్ర హవనం, ఎదుర్కోలు, జూలై 1న శనివారం శ్రీ రుక్మిణి విఠలేశ్వర కళ్యాణ మహోత్సవం, 2న ఆదివారం రథోత్సవం, 3న సోమవారం సామూహిక కంకుమార్చన వేడుకలను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మురళీ పంతులు, ఎంపీటీసీ దత్తు, నాయకులు ఆర్ఎన్. సతోష్, ఆలయ కమిటీ సభ్యులు శ్రీహరి, సాయిరాం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

సిద్దిపేట రూరల్, జూన్ 25, ప్రభాతవార్త : నీలకంఠ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సిద్దిపేట అధ్వర్యంలో అదివారం ప్రభుత్వ పాఠశాలలో 3వ తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న 65 మంది నీలకంఠ సమాజంకు చెందిన విద్యార్థులకు నీలకంఠ సమాజ భనవంలో స్యూల్ బ్యాగ్‌లను అందించారు. ఈ సందర్భంగా నీలకంఠ సమాజ అధ్యక్షులు యోగేశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్నా భోజనం అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎన్ఈడబ్ల్యుఎ అధ్యక్షులు వీరబత్తిని వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గుండ్ల వేణు మాధవ్, కోశాధికారి వీరబత్తిని యాదగిరి, సమాజ గౌరవాధ్యక్షులు కడవెర్గు నర్సింలు, లోక లక్ష్మీరాజం, గుండ్ల జనార్ధన్, కడవెర్గు శ్రీనివాస్, సురేష్, కాల్వ శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ భూమి పూజకు తరలిన గౌడ సంఘం సభ్యులు

**నర్సాపూర్, జ

కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరికలు..

రామచంద్రాపురం, జూన్ 25, ప్రభాతవార్త: ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులపై ఆయాపార్టీల నాయకులు బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నట్లు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఈదులనాగులపల్లికి చెందిన మాజీ ఉప సర్పంచ్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు ప్రభుముదిరాజ్ ఆధ్వర్యంలో వెంకటేష్ గౌడ్, బిజెపి నాయకులు శంషాబాదవ్ రవి, రాజు, రాములు, భిక్షపతి, అర్జున్, బాబు, ప్రభు తదితరులు బిఆర్ఎస్ నాయకులు రమేష్ ముదిరాజ్ నాయకత్వంలో బిఆర్ఎస్‌లో చేరగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి వ్యక్తి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందుకున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పటాన్‌చెరు మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, 14వ వార్డు అధ్యక్షులు లక్ష్మణ్, మాజీ ఉప సర్పంచ్ విఠల్, పాండు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

సదాశివపేట, జూన్ 25, ప్రభాతవార్త: ముదిరాజ్‌లను అవమానపర్చేలా వ్యవహరించిన ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం దహనం చేశారు. ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు పులిమామిడి రాజు ఆదేశాల మేరకు సంగారెడ్డి మండల కన్వీనర్ యాదగిరి ఆధ్వర్యంలో ఇస్మాయిల్‌ఖాన్‌పేట్ చౌరస్తాలో మండలంలోని ఆయా గ్రామాలనుంచి ముదిరాజ్‌లు పెద్దసంఖ్యలో చేరుకుని కౌశిక్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. రానున్న 24 గంటల్లో కౌశిక్‌రెడ్డికి క్షమాపణలు చెప్పాలని, లేకుంటే తెలంగాణలో కౌశిక్‌రెడ్డిని తిరగనిచ్చేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

మండలంలో 'ఇంటింటికి బిజెపి'

ఇంటింటికి బిజెపిలో పాల్గొన్న రామచంద్ర రాజనర్సింహ

న్యాల్‌కల్, జూన్ 25 ప్రభాతవార్త : బిజెపి 9 సంవత్సరాల పాలనలో సాధించిన ప్రగతిపై ప్రజలకు వివరించేందుకు నిర్వహిస్తున్న 'మహాజన సంపర్క్ యోజన'లో భాగం గా ఆదివారం పార్టీ నాయకులు మిర్జాపూర్(బి), ఖలీల్‌పూర్ గ్రామాల్లో ఇంటింటికి బిజెపి కార్యక్రమం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు రామ చంద్ర రజనర్సింహా ముఖ్య అతిథిగా హాజరై ఆయా గ్రామాల్లో ఇంటింటికి చేరుకుని కేంద్రం అమలు చేస్తున్న, చేసిన సంక్షేమ పథకాల కరపత్రాలను అంద చేశారు. ఈ సందర్భంగా రామచంద్ర రాజనర్సింహా మాట్లాడుతూ త్రిబుల్ తలాక్‌ను చూసి ముస్లిం మహిళలు బిజెపికి మద్దతు పలుకుతూ పార్టీలో చేరేందుకు ఆసక్తి కనబరుస్తున్నారని, మండలంలోని ఆయా గ్రామాల నుంచి యువత పెద్ద సంఖ్యలో పార్టీలో చేరనున్నారని వివరించారు. మండలంలోని ఖలీల్‌పూర్ గ్రామానికి చెందిన మాజీ సైనికులు గోపాల్‌రెడ్డి రామచంద్ర రాజనర్సింహా సమక్షంలో బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ఏక్‌నాథ్ పాటిల్, మాజీ అధ్యక్షులు ఈదులపల్లి ఈరణ్న, ప్రదానకార్యదర్శి మల్లేష్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుచారి, జనార్ధన్‌రెడ్డి, ఓనమ్‌రెడ్డి, ఓంకార్‌యాదవ్ పాల్గొన్నారు.

రామచంద్రాపురంలో...

ఇంటింటికి బిజెపిలో పాల్గొన్న గోదావరి అంజిరెడ్డి

రామచంద్రాపురం, జూన్ 25 ప్రభాతవార్త : పట్టణంలో ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోదావరి అంజిరెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు బిజెపి కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్ట ణంలోని ఇంటింటికి చేరుకుని 9 సంవత్సరాలలో బిజెపి సాధించిన ప్రగతిని, అమలుచేస్తున్న పథకా లపై కరపత్రాలను ప్రజలకు అందించి అవగాహన కల్పించారు. పార్టీ స్టిక్కర్లను ఇంటి తలుపులకు అం టించారు. కార్యక్రమంలో సాయినగర్ కాలనీ గౌరవ అధ్యక్షులు దేవేందర్‌రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి బలరాం, 281 బూత్ అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, 252 బూత్ అధ్యక్షులు ఎస్.రాజు, కీ ఓటర్ ఇన్‌చార్జి పెంటరెడ్డి, సోషల్‌మీడియా అధ్యక్షులు నారాయణ, నాయకులు నాగిరెడ్డి, రాంబాబు, యాదిరెడ్డి, శ్రీనివాస్, సత్యనారాయణ గౌడ్, గోపాల్‌రెడ్డి, బాబురావు, మురళీధర్‌రెడ్డి, వీరంజనేయులు, రమేష్, నరసింహ, శంకర్ పాల్గొన్నారు.

వనదుర్గమ్మను దర్శించుకున్న కేంద్ర మంత్రి రూపాల

పాపన్నపేట, జూన్ 25, ప్రభాతవార్త: వనదుర్గా భవాని మాత ఆలయాన్ని కేంద్ర పాడి పరిశ్రమ, పశుసంవర్ధక శాఖ, ఫిషరీస్ మంత్రి పురుషోత్తం రూపాల ఆదివారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న కేంద్ర మంత్రి రూపాలను ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా పురుషోత్తం రూపాల ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు రూపాలకు ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదం అందించగా ఆలయ ఇఓ సార శ్రీనివాస్ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, మండల అధ్యక్షులు సంతోష్, నాయకులు సత్యనారాయణ, సుధాకర్, రాములు, కిష్టయ్య, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



వనదుర్గమ్మను దర్శించుకుంటున్న కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల

పట్టాభూమిని ప్రభుత్వ భూమిగా మార్చిన 'ధరణి'

రెవెన్యూ యంత్రాంగం వెంటనే సమస్యను పరిష్కరించాలి

సీజిఆర్ ట్రస్ట్ ఛైర్మన్, బిఆర్ఎస్ నేత చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి

గుమ్మడిదల, జూన్ 25, ప్రభాతవార్త: జిల్లా, మండల రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో పట్టా భూమిని ఏకంగా ప్రభుత్వ భూమినిగా మార్చిన ధరణితో గుమ్మడిదల మండలం అనంతారం గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 173లో 59 ఎకరాలు, 174లో 110 ఎకరాల రైతుల భూములు ధరణి వెబ్‌సైట్‌లో గ్రామ రైతుల పట్ల దరిద్రంగా మారిందని బాధిత రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత సుమారు 55 సంవత్సరాల నుండి అనంతారం గ్రామ పరిధిలోని రైతుల పట్టా భూమి అయినటువంటి భూమిని ఏకంగా ధరణి వెబ్‌సైట్‌లో ప్రభుత్వ భూమిగా చూపించే విధంగా రెవెన్యూ అధికారులు నమోదు చేశారని మండిపడ్డారు. ఈ సందర్భంగా సీజిఆర్ ట్రస్ట్ ఛైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ గుమ్మడిదల మండలం అనంతారం గ్రామానికి చెందిన పైన తెలిపిన సర్వే నంబర్‌లో గల భూమిని రెవెన్యూ అధికారుల తప్పిదం వల్ల పట్టాభూమి ప్రభుత్వ భూమిగా ధరణి వెబ్‌సైట్‌లో వచ్చే విధంగా చేయడం పట్ల జిల్లా, మండల రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ధరణిలో చేర్చబడిన రైతుల భూముల వివరాలను చూపుతున్న గోవర్ధన్‌రెడ్డి

ముమ్మాటికి రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్లనే సామాన్య రైతులు ఇబ్బందులు పడే విధంగా చేస్తున్నారని వారిపై మండిపడ్డారు. ఎన్నో సంవత్సరాలుగా వ్యవసాయం చేసుకుంటున్నా రైతులకు గత ప్రభుత్వాలు పట్టాదారు పాస్ బుక్కులు ఇచ్చినప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుల సంక్షేమం కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఒకేరోజు ధరణి వెబ్‌సైట్ ద్వారా క్రయవిక్రయాలు చేసుకునే విధంగా రాష్ట్ర సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టినప్పటికీ రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో రైతులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రైతుల పక్షపాతి సీఎం కేసీఆర్ సారధ్యంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి హయంలో రైతుల పక్షాన ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినప్పటికీ కొంతమంది రెవెన్యూ శాఖ అధికారుల వల్ల ప్రభుత్వం అబ్బాస్‌పాలు అవుతుందని రైతులు ఎటువంటి ఆందోళన చెందొద్దని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కార దిశగా త్వరలో చర్యలు చేపట్టే విధంగా పని చేయిస్తామని రైతులకు భరోసా కల్పించారు. రైతులు పంటలు పండిస్తూ దేశానికి అన్నం పెడుతున్న రైతన్నలు కన్నీరు పెడితే దేశానికి అరిష్టమని అందుకే కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, రైతుభీమా, మరెన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చారన్నారు. వెంటనే సంబంధిత రెవెన్యూ యంత్రాంగం సమస్య పరిష్కార దిశగా చర్యలు చేపట్టే విధంగా ఎమ్మెల్యే సబంధిత రెవెన్యూశాఖ అధికారులకు లోపాలను సరిచేసే రైతులకు సరైన న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు. ఈ సందర్భంగా రైతులు ఆగయ్య, ఆగమయ్య, రమణ, గ్రామ రైతులు, గ్రామస్తులు తదితరులు మొరపెట్టుకున్నారు.

బసవేశ్వర జయంత్యోత్సవాలకు ప్రముఖులకు ఆహ్వానం

సదాశివపేట, జూన్ 25, ప్రభాతవార్త: ఈ నెల 27వ తేదీన సంగారెడ్డిలో శ్రీ ఆది జగద్గురు పంచాచార్య యువ మహోత్సం, శ్రీమహాత్మా బసవేశ్వర జయంతోత్సవాలకు హాజరు కావాలని వీరశైవ లింగాయత్ సమాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిమిశెట్టి జయప్రకాస్ ఆదివారం జిల్లాలోని ప్రముఖులకు ఆహ్వాన పత్రికలను అందచేశారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని ధనసిరి పీఠాధిపతి శివశ్రీ వీరయ్యస్వామి శివాచార్య, బర్దీపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి అవదూతగిరి మహారాజ్ (అప్పగారు), డాక్టర్ సిద్దేశ్వర మహాస్వామి, తంగడపల్లి పీఠాధిపతి శివయోగి శివాచార్యులకు ఆహ్వాన పత్రికలు అంద చేసినట్లు అనిమిశెట్టి జయప్రకాష్ తెలిపారు. కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ కార్యనిర్వాహక అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు, జిల్లా గౌరవ సలహాదారు చీల మల్లన్న, జిల్లా ఉపాధ్యక్షులు గందిగా రాజు, మీడియా కో-ఆర్డినేటర్ సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సిసిరోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరువు, జూన్ 25, ప్రభాతవార్త: జిన్నారం మండల పరిధిలోని ఖాజిపల్లి గ్రామంలో జీవీఆర్ ఎంటర్ప్రైజెస్ సంస్థ సౌజన్యంతో రూ.50 లక్షల నిధులతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జడ్పీ వైస్‌ఛైర్మన్ ప్రభాకర్, గ్రామ సర్పంచ్ సత్యనారాయణ, మాజీ సర్పంచ్ గద్దె నర్సింహా, స్థానిక ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హజ్రత్ సయ్యద్ మురాద్‌అలీషా దర్గాలో ఎమ్మెల్యే ప్రార్థనలు

పటాన్‌చెరువు, జూన్ 25, ప్రభాతవార్త: పట్టణంలో హజ్రత్ సయ్యద్ మురాద్ అలీషా దర్గాలో ఆదివారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పటాన్‌చెరువు డివిజన్ అభివృద్ధికి సీఎం కేసీఆర్ రూ.10 కోట్లు కేటాయించడంపట్ల స్థానిక మైనార్టీ నాయకులు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అల్లా ఆశీస్సులతో రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని వారు తెలిపారు. హాజరైన స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ విజయ్‌కుమార్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అప్జల్, సీనియర్ నాయకులు లియాకత్‌అలీ, అజ్మత్, ఖాజా, వాజీద్‌అలీ, అతీక్, మొయిన్, ఆశం, మైనారిటీ మత పెద్దలు పాల్గొన్నారు.

బోరు బావి పనులు ప్రారంభం

చిన్నశంకరంపేట,జూన్ 25, ప్రభాతవార్త: మండల పరిధి గజగట్లపల్లిలో ఎంపీటీసీ నిధులతో ఆదివారం బోరుబావి పనులను సర్పంచి మీనా ప్రారంభించారు. నీరు పడటంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. నిధుల మంజూరుకు కృషిచేసిన ఎమ్మెల్యేకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రసాద్‌గౌడ్, రవీందర్, సురేష్‌గౌడ్ తదితరులున్నారు.

ముత్యాలమ్మ విగ్రహం ప్రతిష్టాపన

చిన్నశంకరంపేట,జూన్ 25, ప్రభాతవార్త: చిన్నశంకరంపేట మండలం శాలిపేటలో ముత్యాలమ్మ విగ్రహాన్ని ఆదివారం వేద పండితులు ప్రతిష్టించారు. గ్రామ దేవత ఊరడమ్మ,బోడరాయిలను సైతం ప్రతిష్టించి ప్రత్యేక పూజలు, నైవేద్యాలను సమర్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సత్యం గౌడ్, సర్పంచి పోచయ్య, ఉప సర్పంచి ఆంజనేయులు తదితరులున్నారు.

శాలిపేటలో ముత్యాలమ్మ విగ్రహాన్ని ప్రతిష్టించిన పండితులు

ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

కేంద్ర పథకాలపై బిజెపి నాయకుల ఇంటింటి ప్రచారం

పటాన్‌చెరువు, జూన్ 25, ప్రభాతవార్త: మహా సంపర్క్ అభియాన్‌లో భాగంగా సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం సోలక్‌పల్లి గ్రామం పోలింగ్ బూత్ నంబర్ 43, 44లలో ప్రధాని నరేంద్రమోడీ తొమ్మిదేళ్ల పరిపాలనలో ప్రజలకు అందించినటువంటి సంక్షేమ పథకాలను కరపత్రాల ద్వారా ఇంటింటికి తిరిగి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు జగన్‌రెడ్డి, బూత్ కమిటీ అధ్యక్షులు వెంకటేష్, సీనియర్ నాయకులు మధుసూదన్‌రెడ్డి, కె.నర్సింగరావు, వి.ప్రతాప్‌రెడ్డి, వి.రాజిరెడ్డి, దోమడుగు రమేష్, బి.మహేష్, బి.రాజు, వై.వెంకటేష్, ప్రదీప్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మన్ పబ్లిక్ రోడ్డు కబ్జా

ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు

పటాన్‌చెరువు, జూన్ 25, ప్రభాతవార్త: అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 574, 575, 578లలో 30 ఫీట్ల పబ్లిక్ రోడ్లను కబ్జా చేసి గేటు పెట్టుకున్నారని, ఏప్రిల్ 24న జిల్లా కలెక్టర్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్, మెట్రోపాలిటన్ కమిషనర్, హెచ్ఎండీఏ ఎన్ఫోర్స్మెంట్, ప్లానింగ్ ఆఫీసర్ శంకర్‌పల్లి, అమీన్‌పూర్ మున్సిపల్ కమిషనర్లకు ఆధారాలతో సహా ఫిర్యాదు చేయడం జరిగిందని సామాజిక కార్యకర్త, న్యాయవాది వి.రవికృష్ణ తెలిపారు. నేటికీ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోలేదన్నారు. అంతకుముందు ట్విట్టర్ వేదికగా అధికారుల అఫిషియల్ అకౌంట్స్‌ని ట్యాగ్ చేస్తూ ఈ మెయిల్ ఐడి ద్వారా పై పేర్కొన్న అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. కానీ ఎటువంటి స్పందనలేకపోవడంతో ఒక సామాజిక కార్యకర్తగా హైకోర్టులో రిప్పిటిషన్ డబ్ల్యూపి నెంబర్ 14737/2023 వేయడం జరిగిందన్నారు. హైకోర్టు జూన్ 20వతేదీన సంబంధిత అధికారులను తక్షణమే విచారణ జరిపి ఇన్స్‌పెక్షన్ చేసి నాలుగు వారాల లోపు చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని హైకోర్టు ఆదేశాలను గౌరవిస్తూ తగు చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. సంబంధిత అధికారులు చట్టాలను గౌరవిస్తారో లేక రాజకీయ నాయకుల అడుగులకు మడుగులు ఒత్తుతారో వేచిచూడాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఒక బాధ్యతగల పౌరుడిగా ఒక సామాజిక కార్యకర్తగా, న్యాయవాదిగా ఒక పబ్లిక్ రోడ్డును ప్రజాప్రతినిధి అయ్యుండి మున్సిపాలిటీకి ప్రథమ పౌరుడిగా ఉండి ఆక్రమిస్తే నా వంతు బాధ్యత నిర్వర్తించినట్లు తెలిపారు. జీతం తీసుకుంటున్న అధికారులు చట్టాలను, న్యాయస్థానాలను గౌరవిస్తూ తగు చర్యలు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.

అమ్మవారికి బోనం సమర్పణ

చిన్నశంకరంపేట, జూన్ 25, ప్రభాతవార్త: ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని మైనంపల్లి స్వచ్ఛంధ సంస్థ చైర్మన్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. ఆదివారం స్వగ్రామమైన కొర్విపల్లిలో తన తండ్రి, ప్రస్తుత మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే, మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు నిర్మించిన అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోన్ని నెలల క్రితం హనుమంతరావు మోకాలికి శస్త్రచికిత్స జరిగిందని, త్వరగా కోలుకోవాలని అమ్మవారికి బోనం సమర్పించినట్లు ఆయన తెలిపారు కార్యక్రమంలో పట్టణ సర్పంచి రాజిరెడ్డి, నాయకులు రంగారావు, గణేష్,మల్లేష్, సుభాష్,చంద్రబోస్,విశాల్,నిఖిల్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు రహదారి నిబంధనలు పాటించాలి

పెద్దశంకరంపేట, జూన్25 ప్రభాతవార్త: ప్రజలు రహదారి నిబంధనలను పాటించాలని ఎస్ఐ బాలరాజు, కేఎన్ఆర్ఎస్‌పీఎల్ ప్రాజెక్ట్ హెడ్ ప్రభాకర్ రెడ్డి అన్నారు.ఆదివారం ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా కేఎన్ఆర్ ఎస్‌పీఎల్ ఆధ్వర్యంలో కమలాపూర్‌లో ప్రజలకు రోడ్డు నిబంధనలపై కల్పించారు.జాతీయ రహదారిపై ప్రయాణించే సమయంలో సీట్ బెల్ట్ ధరించాలని, ట్రిపుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, మొబైల్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దన్నారు. రాంగ్‌రూట్లో ప్రయాణించొద్దని, పశువులను రోడ్లపైకి వదలొద్దని, ఏదైనా ప్రమాదం జరిగితే 1033కి సమాచారం అందించాలన్నారు. కార్య క్రమంలో సర్పంచి కుంట్ల రాములు, ఎంపీటీసీ స్వప్న రాజేష్, మేనేజర్ మహమ్మద్ ఖాజా మోయినోద్దీన్, హైవే సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష గాజులతో వనదుర్గమ్మకు విశేష అలంకరణ

పాపన్నపేట, జూన్ 25, ప్రభాతవార్త: ఆషాడ మాసం తొలి ఆదివారాన్ని పురష్కరించుకుని ఏడుపాయల వనదుర్గ భవాని మాత ఆలయంలో ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. ఆలయానికి కేంత్రి పురుషోత్తం రూపాల,ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నేత నీలం మధు ముదిరాజ్ ప్రముఖులతోపాటు ఆయా సదూం ప్రాంతాలనుంచి భక్తులు పెద్దసంఖ్యలో చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. అర్చకులు వేకువ జామున అమ్మవారికి అభిషేకం నిర్వహించి రంగు రంగుల లక్ష గాజులతో విషేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు మంజరీ పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆలయ కమిటి బాధ్యులు, సిబ్బంది తగు చర్యలు తీసుకున్నారు. ఆలయ పరిసరాల్లో ఎస్ఐ విజయ్‌కుమార్ తన సిబ్బందితో ప్రత్యే నిఘా ఏర్పాటు చేశారు.

వనదుర్గమ్మకు దర్శించుకుని ప్రముఖులు

వనదుర్గ భవాని మాతను ఆదివారం ప్రముఖులు దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి, బిఆర్ఎస్‌నేత నీలం మదు ముదిరాజ్ వేరువేరుగా చేరుకోగా ఇఓ సార శ్రీనివాస్ ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికారు. అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రముఖులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ప్రముఖులను ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందించగా ఇఓ సార శ్రీనివాస్ శ్రాలువాలతో సత్కరించారు.

లక్ష గాజులతో వనదుర్గమ్మను అలంకరించిన దృశ్యం, దర్శనానికి బారులు తీరని భక్తులు

షికార్లు సరే.. ఆలయ అభివృద్ధి మాటేంటి ?

-కేతకి ఆలయ కమిటీపై ఎంపిటిసి ఫైర్

ఝరాసంగం, జూన్ 25, ప్రభాతవార్త: మూడు రాష్ట్రాల భక్తులచే నిత్యం పూజలందుకుంటున్న శ్రీకేతకి సంగమేశ్వరస్వామి ఆలయ అభివృద్ధిని మరిచి షికార్లు చేసేందుకే ఆలయ కమిటీ బాధ్యులు అధిక ప్రాధాన్యత ఇవ్వడం సరికాదని ఎంపిటిసి రజికిప్రియ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయ అభివృద్ధి, సౌకార్యలు కలుగేతాయని ఆశించిన భక్తుల నమ్మకాన్ని ఆలయ కమిటీ బాధ్యులు తుంగలో తొక్కారని ఆమె విచారం వ్యక్తం చేశారు. ఆలయానికి సదూర ప్రాంతాల(కర్ణాటక, మహారాష్ట్ర) నుంచి వచ్చిన భక్తులకు కనీస సౌకర్యాలు లేకపోవడంతో నిత్యం ఆలయపరిసరాల్లో అల్లర్లు,గొడవలు కొనసాగుతున్నా ఆలయ కమిటీ పట్టించుకున్న పాపానపోలేదని విచారం వ్యక్తం చేశారు. ఆలయంలో ఉత్సవాలు జరిగినప్పుడే సర్పంచ్,ఎంపిటిసిలు కమిటీకి గుర్తుకు వస్తారని, మిగతా సమయాల్లో ప్రజాప్రతినిధులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఆలయ కమిటీ హయాంలో ఇఓలు మారిపోవడం తప్ప మిగతా ఒరిగింది శూన్యమని చెప్పారు. ఇప్పటికైనా ఆలయ అభివృద్ధికి అందరి సహకారం తీసుకోవాలని ఎంపిటిసి రజిని ప్రియ కమిటీకి సూచించారు.

బిఆర్ఎస్ నేత నీలం మధుకు సన్మానం

నీలం మధును సన్మానిస్తున్న ముదిరాజ్ నాయకులు

కొల్చారం, జూన్25 ప్రభాతవార్త: ఏడుపాయల వనదుర్గా భవాని మాతను దర్శించుకోవడానికి వస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్‌ను కొల్చారంలోని బస్టాండ్ వద్ద ముదిరాజ్ సంఘం నాయకులు స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నీలం మధుతో ముదిరాజ్ సంఘం నాయకులు కొద్దిసేపు ముచ్చటించారు. కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ గుడాల నర్సింలు, రమేష్, గ్యాస్ కృష్ణ, గోపాల్, గడ్డమీది నర్సింలు, యాదగిరి, ధన్‌రాజ్, పుల్లబోయిన నర్సింలు, యాదగిరి, దశరథ్, శ్రీను, కోనాపూర్ రాజు, ఆశన్నగారి అంజం, పోచయ్య, చంటయ్య, నాగయ్య, మల్లేష్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రాజు ఆర్థిక సహాయం

సదాశివపేట, జూన్ 25, ప్రభాతవార్త: వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలంలోని ముగిలిగుండ్ల గ్రామంలో పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నేత, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు పులిమామిడి రాజు తన వంతుగా ఆర్థిక సహాయం అందచేశారు. మొగిలిగుండ్ల గ్రామానికి చెందిన ఆలయ నిర్మాణ కమిటి బాధ్యులు రాజును సంప్రదించి ఆలయ నిర్మాణ విషయాన్ని విన్నవించగా వెంటనే స్పందించి రాజు 21వేల రూపాయలను అందించారు. ఆలయ నిర్మాణానికి విరాళం అందచేసిన పులిమామిడి రాజును ఆలయ నిర్మాణ కమటి బాధ్యులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మొగిలిగుండ్ల గ్రామస్థులు, పిఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

బిసి లోన్ అప్లికేషన్లపై ఇంటింటి సర్వే

గుమ్మడిదల, జూన్ 25, ప్రభాతవార్త: గుమ్మడిదల మండల కేంద్రంలోని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కులవృత్తుల వారికి బీసీ లక్ష రూపాయల లోన్ కోసం అప్లికేషన్ పెట్టుకున్న వారిని మండల ప్రజా పరిషత్ అధికారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అధికారులు ఆదివారం స్థానిక సర్పంచ్ నరసింహారెడ్డితో కలిసి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అప్లికేషన్లు పెట్టుకున్నా వారి అర్జీ ఆధారంగా వారు చేయుచున్న పనులను పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఓ దయాకర్, గ్రామపంచాయతీ సిబ్బంది జై చిత్ర తదితరులు పాల్గొన్నారు.

కౌశిక్‌రెడ్డిని ఎమ్మెల్స